# కుంటి మరదలు

మరదళ్లు చాలా మందికి వుంటారు కాని మా శశిలాంటి మరదళ్లుమాత్రం ఎక్కడా ఎవరికీ వుండరు—అని నా నమ్మకం.

కుంటిదే అయినా ఆటపాటల్లో కాని, పనిపాటుల్లో కాని ఆమె తన యీడువాళ్లకి తీసిపోయేది కాదు. అంతే కాదు. చాలా అందమైనది. ఆమాట నేనే అనడం లేదు. చూసినవాళ్లంతా అనేవారు, జాలిపడేవారు. 'ఎంత అందమైన పిల్లో! పాపం! కుంటి కాలు!' అని.

చిన్నతనంలో కడుపులో పుళ్లేశాయట. ఆపరేషను చేయకపోతే చచ్చిపోతుందన్నారట. బలహీనంవల్లో, వాతంచేసో ఆపరేషను తరువాత కాళ్ళు పడిపోయాయట. ఎన్నో మందులూ మాకులూ వాడగా వాడగా ఒక కాలొచ్చింది. రెండో కాలు సరిగా రాలేదు. కొంచెం కుంటుతూ వుండేది.

అయినా గంతులేసేది. దాగుడుమూతలూ, తుమ్మెండ—యిలాంటి ఆటలన్నీ ఆడేది. ఆమె ఆడుతూ చలాకీగా పరుగెడుతూ వుంటే నేనొకసారి అన్నా కొంటెగా: ఒంటికాలుతోనే విరగబడిపోతున్నావు. రెండుకాళ్ళూ వుంటే భూమ్మీద నిలబడేదానివే" అని. "ఒక కాలుంటేనే చూడలేరు. రెండుకాళ్ళూ వుంటే నీలాటివాళ్ల కళ్లు పేలిపోతాయని దేవుడు నాకో కాలు కుంటిచేశా"డంది, వెంటనే దవడమీద కొట్టినట్టు. చాలా మాటకారి. మాటకారే కాదు. కలుపుగోలుదికూడా. అందుకే నన్నామె యిట్టే ఆకర్షించింది. కొద్ది రోజులలోనే మేము చాలా సన్నిహితులమై పోయాము.

సాధారణంగా బావా మరదళ్లమధ్య ఏవేవో వేళాకోళాలు, వెక్కిరింతలు, వ్యంగ్య సంభాషణలు జరుగుతూవుంటాయి. మా యిద్దరిమధ్యా జరగేవి. కాని వాటికి ప్రత్యేకత వుండేది. మేము చాలా చనువుగా మసలేవాళ్లం.

అన్నిటికంటే యిప్పటికీ ఎప్పటికీ నే మరువలేని దామె మధుర కంఠస్వరం. ఆమె జ్ఞాపకం వచ్చినప్పుడల్లా "బావా!" అని పిలిచినట్టే వుంటుంది.

"నీది శ్రావ్యమైనకంఠం! నువ్వుమాట్లాడినా సంగీతంలాగే వుంటుంది" అన్నానొకసారి.

"పోబావా! నీకెప్పుడూ వేళాకోళమే," అంది.

"అదుగో! నువ్వు బావా అని పిలిస్తే మళ్లీ క్వారి జ్ఞాపకం వస్తుంది. వేళాకోళం కాదు."

"అయితే ఏంచేయమంటావు?" అదో రకం విసుగుతో.

"ఏమీ చేయమనడం లేదుగాని ఆ విసుగులోనూ ఎంతో అందంగా వున్నావు. ఆ ముఖంలో అదే విసుగు మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తున్నది."

"ఉండు బాబూ!" బుంగమూతి పెట్టి.

"అలా బుంగమూతి పెట్టేవాళ్ళని చూస్తే నాకు బలే యిష్టం! అదే మా అవిడైతే ముద్దెట్టేసుకొని వుందును."

"ఏవిటీ! ఏవన్నావ్! నాముందు అలాంటి మాటలన్నావంటే..." వాయించెస్తానన్నట్లు చెయ్యి చూపిస్తూ.

"నిన్నేమీ అనలేదు. అలా వాడిగా చూస్తావేం? ఆ మాపులు హృదయాన్ని

కె. శ్రీమన్నారాయణ

కెలికివేస్తాయి. చెయ్యి చూపిస్తున్నావు. కొడతావా! కొట్టినా ఫర్వాలేదు. నీచేతి లెంపకాయలు కూడా తియ్యగానే వుంటాయి."

"నీతో మాట్లాడకూడదు బాబూ! నవ్వించేస్తావు." కిలకిలా నవ్వుతూ ఆమె మాట్లాడేటప్పుడు ఆ మాటలు కెరటాలలా వచ్చేవి.

"అలా నవ్వాలి. నవ్వినపుడు అందమైన తెల్లని పళ్ళన్నీ కనబడాలి. కితకితలు పెట్టాలి. చెప్పలేని ఏవో మధురభావాలు కలగాలి."

"చాలించు నీ కవిత్వం!" అంటూ కూర్చున్నది లేచిపోయి కొంటెకళ్ళ రెప్పలు రెపరెపలాడిస్తూ తమాషాగా చేతులతో మెటికలు విరుస్తూ నోట్లో ఏదో తిట్టుకుంటూ వెళ్లిపోయింది కాలీడ్చుకుంటూ.

వెనుతిరిగి వెళ్లిపోతూ వుంటే ఆమె ఎప్పుడూ జడలో పెట్టుకొనే ఒక్కగాని ఒక్క గులాబీపువ్వు (దొడ్లో పూసింది) ఎంతో అందంగా వుండేది, ఆమె అలా నడవడంకూడా ఒయ్యారంగానే వుండేది.

రోజూ యిలాంటి సంభాషణలు చాలా మట్టుకు మా ఆవిడముందే జరిగేవి.

పొగిడించుకోవడం ఎవరికి సరదాగా వుండదూ? అందులోనూ ఆడవాళ్ళకి. దేవుడికి కూడా సరదాయే. దండకాలు రాయించుకొన్నాడు.

"ఇక నీతో మాట్లాడను. నీ గదిలోకి రాను" అంటూ వెళ్ళిపోయే శశి ఓ గంట కూడా నన్ను చూడకుండా, నా గదిలోకి రాకుండా వుండలేకపోయేది. ఏదైనా పుస్తకం యిమ్మనో, ఓ పాట రాసిమ్మనో ఏదో ఒక వంకపెట్టుకొని నా గదిలోకి వచ్చేది.

మళ్ళీ ఆమె నేదో ప్రసంగంలోకి దింపి కవ్వించి ఓపాట పాడమని బ్రతిమాలుకొనే వాణ్ణి.

సిగ్గుపడకుండా ఆమె "ఆలయమున వినబడు నదిగో", అంటూ బాలసరస్వతిని మించి పాడేది.

నేను నా పెట్టెమీద మెల్లిగా మద్దెల వాయించేవాణ్ణి.

మేమింత చనువుగా ప్రవర్తించడానికి వీలు నిచ్చింది ఆమె కుంటి తనమే నేమో!

* * *

ఒకరోజు మధ్యాహ్నం నా గదిలో మంచంమీద పడుకొని చదువుకొంటున్నాను.

బావా! అంటూ వచ్చింది శశి.

"ఏం?" అన్నా.

"ఇవ్వాళ అక్కయ్య షికారుకి రాదట"

"ఎందుకు. రాదూ? డొక్క చీరేస్తాను." పుస్తకం మూసేసి.

"వంట్లో బాగా లేదట."

"అయితే నువ్వురా!"

"నేనా! ఊరికే అన్నావు కాని నిజంగా తీసికెడతావేమిటి?"

"కుంటిదానివనా? నాకేం నామోషీ లేదు. నిరభ్యంతరంగా రావొచ్చు. మీ అమ్మగార్ని అడుగు"

"అమ్మ వళ్ళమంటుంది. నువ్వే! నీమాట ఏదీ నమ్మలేం!"

"నిజంగానే వెడదాం. ఇప్పుడు టైమెంత యింది?"

"అయిదు."

"ఎటుపోదాం షికారుకి?"

"ఎటేవిటి? ఊళ్లో గోదావరి పెట్టుకొని."

"అయితే చూడు! కిటికీలోంచి చూడు! బ్రిడ్జి అవతల తుమ్మతోపు లేదూ? అక్కడ!

## ★ కుంటి మరదలు ★

ఆ రెల్లు దుబ్బులవతల కనబడ్డం లేదూ? చెప్తే కనబడకపోతే..."

"కనబడుతున్నాయి బావా!"

"అక్కడ! రెల్లు దుబ్బులికీ తుమ్మతోపుకీ మధ్య యిసుక తిన్నెలున్నాయి. అక్కడికి నడుస్తూవుందు."

"ఏవిఁటీ!"

"అక్కడికి వెళ్ళమంటున్నాను. ఇప్పట్నుంచీ నువ్వు నడవకపోతే అక్కడికి చేరే దెలా?"

"నడవలేననా? మీ కారు నడకకైతే నీతో నడవగలను బావా, రైలుకెళ్ళే నడకకైతే నడవలేను గాని."

"అయితే నీ యిష్టం."

"నిజమేనా?"

"నిజమే! ఇళ్ళి, పౌడరు డబ్బా స్నోనీనా ఖాళీచేసేయ్!"

నది ఒడ్డున యిసుక తిన్నెలమీద కూర్చున్నాం. మేము కూర్చున్నచోట గట్టు కొంచెము ముందుకి నీటిలోకి వుంది. వడిగా ప్రవహిస్తూ వస్తున్న నీరు అక్కడ గట్టుకు తగిలి ప్రక్కకు మళ్ళడం వల్ల నీటిమీద ఏర్పడిన చారలు పదిహేనేళ్ళ పడుచు వేసుకొన్న వోణీకి నడుము దగ్గర పడ్డ ముడతలలా వున్నాయి. అలా చూస్తూ యిసుకలోని చిన్న చిన్న రాళ్ళనుతీసి నీటిలోకి విసురుతున్నాను.

"ఎంత బావున్న దిక్కడ! బావా! అటు చూడు! దూరమైపోతున్న పడవలమీద తెరచాపలు చంద్రవంకల్లా కనిపిస్తున్నాయి కదూ!"

"అవును. అదొక్కటేనా? మంచు ముసుగులు పెట్టుకొని నిద్ర పోతున్నట్టున్న కొండలు, కొండల్లోంచి వయ్యారంగా నడచి వచ్చేస్తున్న గోదావరి, యిటు, పైన పరిగెడుతూన్న నీలిమేఘాల మధ్య తెల్లని హారంలా కనిపిస్తున్న కొంగలబారు—ఇక్కడ గాలికి ఏదో విచిత్రగీతం ఆలాపిస్తున్న యీ తుమ్మచెట్లు, గీతానికి అనువుగా నృత్యం చేస్తున్న రెల్లు మొక్కలు—ఎన్నాళ్లు ఇలా కూర్చుని చూస్తే తనివి తీరుతుంది?"

"నిజమే బావా! రోజూ వస్తే యెంత బాగుంటుంది?"

"పక్కని మీ ఆయనుంటే మరీ బాగుంటుంది!"

"మొదలెట్టావా? యిక నన్నిక్కడ వుండనియ్యవు."

"ఏం? పెళ్ళి చేసుకోవా?"

"ఉందూ!"

అబ్బో! ఎంత సిగ్గూ!"

"నాకెందుకు సిగ్గు?

"మొగుడంటేను."

"నేనేం సిగ్గు పడవలసిన అవసరం లేదు. నాకు మొగుడు రానూరాడు. ఒకవేళ వచ్చినా నేను చేసుకోను."

అదేవిటి? ఎందుకు రాడూ? కుంటిదానివనా? అయితేనేం? అందంగా లేవా? పని పాట్లు చేయలేవా? పాటలు పాడలేవా? చదువుకో లేదా?"

"నాకంటే అందంగా వున్నవాళ్లూ, డబ్బున్నవాళ్లూ ఏ లోపం లేకుండా వున్నవాళ్లకే అవడంలేదు దిగోజుల్లో! ఏమీ లేని నాలాంటి కుంటిదానికవుతుందా? మొగుడే కావాలంటే దొరక్కపోడనుకో నాకు తగ్గవాడు! ఎందుకు? నాతోపాటు అతగాడొక బరువు మావాళ్లకి!"

"అదా సంగతి! అలా చెప్పు. మంచి మొగుడు కావాలంటావు. డబ్బుంటే సరి, కొండమీద కోతైనా దిగొస్తుంది. మీనాన్న ఏమీ గడించలేదూ?"

"గడింపా! నెల ముప్ఫైరోజులూ కష్టపడితేనేగాని డబ్బైరాళ్లు రావు. వచ్చిన మూడోనాటికే ఆఖరు. అక్కణ్నుంచి అప్పులకోసం యింటింటికీ తిరక్కపోతే సరి గడించినంత ఫలం! చీటికీ మాటికీ నిన్నే అడుగుతుంటాంగదా అప్పులిమ్మని. యీ పాటికి నీకు తెలియవలసిందే?"

"అయితే నీకు పెళ్ళి అవదంటావు? కాదు. చేసుకోనంటావు. మరెలాగ?"

"అదే నేనూ ఆలోచిస్తుంటాను. తిని కూర్చోడానికి పెద్దలు గడించి యిచ్చిన ఆస్తిపాస్తులేమీ లేవుగదా ఆడాబా తప్పించి. అమ్మా, నాన్నా వున్నంతసేపూ ఫరవాలేదనుకో. తరువాత యీ అన్నదమ్ములు చూస్తారని నమ్మకమేవిఁటి?"

"అసలు నువ్వు చదువెందుకు మానేశావు కీ?"

"నేను మానేశానా? మాన్పించేశారు!"

"ఎందుకు మాన్పించేశారు?"

"పెద్దమనిషి నయ్యాననీ!"

"ఎందుకయ్యావు? నాతో చెప్పకుండా"

"ఉండు! నవ్వించకు. పెద్దమనిషైతే చదువు మాన్పించేస్తారా ఎవరైనా మానాన్న పిచ్చికాని. సరిగ్గా నిరుడీరోజుల్లో నేను మానేశా. చదివేసే యీపాటికి ఫోర్తు ఫారంలో వుండేదాన్ని."

"ఇప్పుడైతేం? మళ్ళీ చదువుకో!"

"స్కూలు చాలా దూరం బావా మా యింటికి. రోజూ పొద్దున్నే కేరేజి పట్టుకొని వెళ్ళిపోయ్యేదాన్ని నడిచి. మళ్ళీ సాయంత్రమే వచ్చేదాన్ని. ఈ నడకవల్ల ఒకొక్కప్పుడు జ్వరం కూడా వచ్చేది రాత్రిళ్ళు. ఏ బండిమీదైనా, రిక్షామీదైనా పోదామంటే డబ్బుండొద్దూ? రోజూ ఎలా పోగలం? అసలు డబ్బులేకే నన్ను మాన్పించేస్తే, పూరికే యీ వంక పెట్టారు కాని."

స్కూలుకి దగ్గరగావున్న యింట్లో నే వుండాలి."

"దొరకొద్దూ? దొరికినా అద్దె యిచ్చుకోగలమా? నీకేం! జమీందారులామాట్లాడతావు.

"గొప్పచిక్కే! పోనీ సంగీతం నేర్చుకో కూడదూ? ఎప్పటికైనా ఉపయోగిస్తుంది."

"ఈ ఊళ్లో సంగీతం చెప్పే మాస్టరు ఒకడే వున్నాడు. ఇంటికొచ్చి చెప్పడానికి పది, పదిహేనూ అడుగుతాడు. మానాన్నగార్ని గట్టిగా అడిగితే చెప్పిస్తారనుకో, బాధ పెట్టడం నాకే యిష్టం లేదు."

"అయితే హిందీ నేర్చుకో! తేలిగ్గా వచ్చేస్తుంది. నాలుగైదు పరీక్షలు పాసైపోతే మిస్సమ్మ వయిపోవచ్చు."

"ఊరికే హిందీచెప్పే పంతులమ్మగారున్నారు కాని వాళ్లిల్లూ దూరమే! పోనీ, నువ్వు చెప్పకూడదూ?"


# అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండ గాని మూత్రం బయటు వెడలటము, దురద మొదలైనవి పీనస్ ఛారమ్ అనేక సంవత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు మందేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము

50 బిళ్లల బుడ్డీ ఖరీదు రు. 6-12-0 లు. ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory(A.P.W)
P. O. Box No. 587, Calcutta.

"నేనా! నేనెన్నాళ్లు వుంటాను యిక్కడ?"

ఉన్నన్నాళ్లే! నా అంతట నేను చదువుకో గలిగిందాకా చెప్పేవంటే చాలు. మీ వూరు వెళ్ళిమాత్రం ఏం చేస్తావు? మీరిక్కడ వుండడం వల్ల మాకేమైనా బరువా? మీ ఖర్చు మీరే పెట్టుకుంటున్నారుగా నాకోసం వుండ కూడదేవిఁటి?"

"ఉండొచ్చు. కాని—"

"ఏవిఁటాలోచిస్తున్నావు?"

"అబ్బే! ఏమీ లేదు. ఒక పని చేస్తాను. నీ మట్టుకు నువ్వు చదువుకొని పరీక్షలకు కూర్చోగలిగే తాహతు వచ్చేవరకూ గబగబా చెప్పేస్తాను. నువ్వు మాత్రం జాగ్రత్తగా నేర్చుకోవాలి"

అలాగే!"

అనుకోని విధంగా మా శశి జీవితం వైపు మళ్లి, సాగిపోయిన మా సంభాషణ నన్ను చాలా కలత పెట్టింది. ఎప్పుడూ ఏదో చిలిపిగా మాట్లాడడం తప్పించి మా శశి పెళ్లి విషయంగాని ఆమె జీవితం గురించి కాని నేనెప్పుడూ ఆలోచించనే లేదు. అంత చిన్న వయస్సులో ఆమె తన జీవితం గురించి ఎంత చక్కగా ఆలోచించగలిగింది! హృదయాన్ని విప్పి అంత నిష్కల్మషంగా మాట్లాడ గలిగే వాళ్లెంతమంది వుంటారు. ఆమె చెప్పినవన్నీ పచ్చియథార్థాలు. కాని నేనేం చేయగలను? ఇంటికివస్తూ చాలా ఆలోచించాను. ఇంటికి వచ్చేసిన తర్వాత కూడా ఆలోచించాను. ఆరాత్రి నాకు సరిగా నిద్రపట్టలేదు.

చాలీచాలని జీతం, పదిమంది పిల్లలు, వాళ్ళకి చదువులు, అప్పులవాళ్ళు, కుంటిది మా శశి, ఆమె భవిష్యత్తు, నేనేం చెయ్యాలి. ఏదో ఉద్రేకం; నేనేం చేయగలను-ఏదో అసమర్థత-అంతా కలత నిద్ర.

* * *

ఒకనాటిరాత్రి భోజనం చేసిన తర్వాత పడుకోడానికి మామూలుగా డాబామీదికి పోయాను. కార్తీకమాసం. ఆకాశమంతా కడిగేసిన గచ్చులావుంది నిర్మలంగా శరచ్చంద్రుడు నవ్వుతున్నాడు తెల్లగా. లోకంలోని అందమైన వాళ్ళంతా కలిసి పోటీ చేసినా యీ రోజుల్లో తన్నోడించ లేరన్నట్లుగా.

"భోజనమయిందా బావా?" పిట్టగోడ కానుకొని చంద్రుణ్ణి చూస్తూన్న శశి అడిగింది.

"ఓహో! నువ్విక్కడున్నావా! అందుకే కింద ఏమంత సందడిగా లేదు. మేతకోసం వచ్చావా?"

"ఏవిటి?"

"గాలి!"

"గాలిమాటకేం! మంచు కురవడం లేదూ? చలి వేస్తోంది. ఎలా పడుకుంటున్నావు?"

"ఎలాగా! నేనొక్కణ్ణే పడుకోవడం లేదుగా! మీ అక్కయ్య..."

"ఛీ! నీకు బొత్తిగా సిగ్గులేదు బాబూ!"

"నేనేమన్నాను. ఊరుకున్నవాణ్ని నువ్వే ఏదో ఒకటి కదుపుతావు. నేనేమన్నా అంటే సిగ్గులేదు, గిగ్గులేదంటావు!"

"దానికేంగాని బావా!"

"ఓహో మల్లీశ్వరి!"

"ఒక సందేహం!"

"ఏవిటో?"

"అడవి కాచిన వెన్నెలంటారు కదా! అంటే అక్కడ వెన్నెలంతా వృథా అనే కదూ?"

"ఊఁ!" అన్నా ఆలోచిస్తూ.

"ఊళ్ళో కాచిన వెన్నెలంతా ఉపయోగం చేసుకుంటున్నారేమిటి? యిక్కడ మాత్రం వృథా కావడంలేనూ?"

తెలివైన ప్రశ్నలాగే కనిపించింది. మామూలు ధోరణిలో. సమాధానం చెప్పేది కాదు. ప్రశ్నలో దాగుకొన్నట్లున్న ఏవేవో భావాలు నన్ను ఆలోచనలో దిగవేసినవి. వంటనే జవాబు చెప్పలేక పోయాను.

ఇంతట్లోకే మా ఆవిడొచ్చింది. వచ్చీరావడంతో పక్కమీద కూలబడింది.

"సరేలే! రేపు చెప్పుదువుగాని" అంటూ దిగిపోయింది శశి. నా భావాలు పరిపక్వం చెందలేదు. అయినా ఎందుకో శశిమీద జాలి వేసింది. శశి వెళ్ళిపోయిన దిక్కుకేసే చూస్తూ వుండిపోయాను కొంతసేపు. తరువాత బరువుగా నిట్టూర్చి పక్కమీదికి చేరాను.

"ఆకుంటిదాని గురించేనా ఆలోచించడం!" వెల్లకిలాపడుండి ఆలోచనలో పరధ్యానంగావున్న నన్ను మా ఆవిడ బుగ్గలో పొడిచేసి కోపంగా అటు తిరిగిపోయింది.

బుగ్గ తడువుకుంటూ ముఖాన్ని తిప్పే సరికి ఎడంగా జరిగిపోవాలని ప్రయత్నిస్తోంది. నాకంతగా అర్థంకాలేదామె ప్రవర్తన. శశీ, నేనూ యింతచనువుగా మసలడం తనకిష్టంలేదా? లేక ఆమెమీద నాకుండే అభిమానాన్ని అనుమానిస్తోందా? అదే నిజమైతే నాతో మామూలుగా చెప్పొచ్చుగా! ఎందుకీ అర్థంలేని అలుక? నాకూ కోపం వచ్చింది. అప్పట్లో ఆమెకు చెప్పి ఒప్పించాలనే బుద్ధి పుట్టలేదు. వెంటనే దుప్పటితీసి పెన మొహం పెట్టి కప్పేసుకొన్నాను.

* * *

తెల్లవారింది. పళ్ళుతోముకుంటున్నాను, రోజూ నీళ్ళు తెచ్చిపెట్టే మా ఆవిడ ఆవేళ తేలేదు. అర్థంకానివీ, యిష్టంలేనివి విషయాల్ని ఖచ్చితంగా అడిగేసి అనుమానాల్ని తీర్చుకోవాలి. అంతేగాని పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే చిరాకెత్తుతుంది. ఇంకా ఉడికించాలనుకున్నాను. వెంటనే శశిని పిలిచాను.

"ఇప్పట్నుంచీ నాకు కావలసినవన్నీ నువ్వే తెచ్చిపెట్టాలి,"

"ఆదేం"

"ఆదేం, గిదేం — అష్టప్రశ్నలు వేయక వెళ్ళి నీళ్లుతీసుకురా!"

"చిత్తం! గురువుగారూ!" అంటూ చేతులు తిప్పుకుంటూ వెళ్ళిపోయింది.


పొద్దున్న కాఫీ, మధ్యాహ్నం భోజనం, మంచినీళ్లూ, గించినీళ్ళూ, అన్నీ శశే తెచ్చి


మీ బిడ్డ...

1, 3 సంవత్సరముల మధ్య, కాఖాహారులైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలవల్ల తేలుచున్నది.

తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

సకాలంలో జమ్మివారిని సంప్రతించండి.




జమ్మి స్

లివర్‌క్యూర్

జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, మైలాపూర్, మద్రాసు-4.

బ్రాంచిలు. కుండా కృష్ణమూర్తి బిల్డింగ్, 329, నాగేశ్వరరావు పంతులు రోడ్, గాంధీనగరం పోస్టు, విజయవాడ; ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ.

పెట్టింది. మూడుగంటలకి దోసెలేసి తీసికొచ్చింది. ఆమె వండిందట! ఆ దోసెలు ఎంతకమ్మగా వున్నాయని! నే చెప్పలేను, మాఅమ్మ, దొడ్డమ్మ, అమ్మమ్మ, మా ఆవిడ—భ భా! ఎవరూ వండిపెట్టలేదు అంతబాగా! మా శశిమీద అభిమానంచేత అవి బావున్నాయనడంలేదు. నిజంగా బాగున్నాయి.

“శశీ! వంటలన్నీ బాగా వండగలవా? లేక దోసెలు మాత్రమేనా?” అన్నా.

“అన్నీ వండగలను. మా నాన్నగారికి కూడా నేచేసిన వంటలే యిష్టం!”

“అయితే రాత్రికి వంటలన్నీ నువ్వే చెయ్యి”

“బాగుంటే ఏమిస్తావు?”

“సర్టిఫికేట్!”

“ఎందుకూ! నాలుక గీసుకోడానికా,” అంటూ వెళ్ళిపోయిన శశిమీద మళ్ళీ జాలి వేసింది.

ఆ రోజు సాయంత్రం నాలుగుగంటలకే షికారుపోయాను. ఒంటరిగా వుండడంవల్ల తోచలేదు. మధ్యాహ్నం సగం చదివిన పుస్తకం యింటిదగ్గర వదిలేశాను. అది వున్నా తోస్తుందికదా అని తెచ్చుకోడానికి యింటికి తిరిగి వచ్చేను.

“అప్పుడే వచ్చేసేవేం? ఏం తోచలేదా?” గదిలోంచి బయటికి అరుగుమీదికి వస్తూ అంది శశి.

“అబ్బే! హృదయేశ్వరికోసం వచ్చాను.”

ఫకాలున నవ్వింది. “పక్కని హృదయేశ్వరి లేందే తోచలేదు. కాబోలు! పాపం” అని మళ్లీ అదే పనిగా నవ్వుతోంది.

ఆమె వుద్దేశం నాకు అర్థమయినా ఆమె అదేపనిగా నవ్వడం నాకు కొంచెం చిరాకెత్తించి “ఎందుకలా నవ్వుతావు? వెకిలి పిల్లా!” అన్నా.

“ఎందుకా? నువ్వోడిపోయి నందుకు. ఎప్పటికైనా మొగాళ్లు ఓడిపోవాలసిందే! శేజెమ్మలే వోడిపోయారు. నువ్వొక లెక్కా!”

“ఇంతకీ నువ్వనేదేవిటి?”

“ఏవిటా! హృదయేశ్వరిని తీసికువెడదామని గబగబా వచ్చావు కాని మీ హృదయేశ్వరీ, మా అమ్మా ఆసుపత్రి కెళ్ళారు. పాపం! తోడెవ్వరూ లేరు మా కొంటె బావకి.”

ఆ హృదయేశ్వరి కాదే కుంటిమరదలా! నేను చదువుతున్న పుస్తకం ‘హృదయేశ్వరి.’

“అదా?”

“అదే! మొఖం అలా పెట్టావేం? కొంచెం తెచ్చిపెట్టు నా పెట్టిమీద వుంటుంది”

“నీకు మళ్ళీ తెచ్చిపెట్టాలి” అని ఒకసారి మూతి తిప్పుకొని లోపలికి వెళ్లి “యిక్కడలేదు బావా!” అంది.

“ఏమయింది; ఎవరు తీసేరు?”

“ఏమిటా కంగారూ పుస్తకాలంటేను. ఇందాక మీ ఆవిడేదో పుస్తకం తీసింది. అదే యేమో.”

“ఎక్కడ పెట్టిందో! కొంచెం వెదుకు.”

“నే వెదకను. ఏమో! ఎక్కడ పెట్టిందో! అది వచ్చేదాక వుండు.

“రామా! యిప్పుడేంచేయాలి?”

ఏం? యిప్పుడది చదివితే నేగాని కుదరదా! రేపు పరీక్షకు కూర్చోబోతున్నావా? అక్కయ్యవచ్చేదాకా అలా కూర్చొని జపంచేసుకో!” నవ్వింది.

“నువ్వ అస్తమానూనవ్వకు శశీ!”

“ఏం? ఏమిచేస్తారేమిటి?” అనుకుంటూ అరుగుమీద నుంచున్నదల్లా సావిట్లోకిపోయి “బలే! అక్కయ్య మాబాగాదాచేసింది పుస్తకం” అంటూ ఎగురుతోంది.

“ఇప్పుడు వచ్చేనంటే చూడుశశీ! జడ పట్టుకొని తిప్పేస్తాను”

“తిప్పేస్తారేం! నే పారిపోతేను” వెక్కిరించింది.

“అయితే వుండు” అని రెండడుగులు ముందుకి వేశాను. పారిపోవాలని పరుగెత్తింది. గడపతగిలి ముందుకి “దుబ్బ” మని పడిపోయింది.

“మంచిపని జరిగింది. లేకపోతే తెగ నవ్వుతున్నావా? ఏదీ? యిప్పుడునవ్వు! మాబలేపడ్డావులే” అంటూ నేను ఏడిపించాను.

అంతల్లోకి ఆసుపత్రికెళ్ళిన వాళ్ళిద్దరూ తిరిగొచ్చారు. ‘ఎప్పుడూ యిద్దరూ నవ్వుతూ వుండేవాళ్లు, యిప్పుడు ఒకరునవ్వుతూంటే యింకొకరు ఏడుస్తున్నారేవిటిచెప్మా’ అనుకున్నారేవిటో మాఆవిడ ఏంజరిగిందేవిటండీ? అని అడిగేసింది.

జరిగిందంతా చెప్పేసినతర్వాత జ్ఞాపకం వచ్చింది—మాయిద్దరికీ మాటలేవనేసంగతి. ఏంచెయ్యను? నాలుక కరుచుకున్నాను.

ముందికి బోర్లాపడిందేమో గచ్చుకి నుదురుతగిలి బొప్పికట్టింది. రెండురోజులు నాముఖం చూడలేకపోయింది శశి. పాఠం చెప్పించుకోడానికికూడా రాలేదు. ఆరాత్రి వంటలూ చేసిపెట్టలేదు. ‘నామూలంగానే కదా తగిలింద’ని నేనుతరువాత బాధపడ్డాను. ఏమయినా యీ సంఘటన వన్నా మా ఆవిణ్ణీ కలిపేసింది.

* * *

మనం ఏదో అనుకోవడం, సరిగ్గాదానికి ప్రతికూలంగా జరగడం—అందరికీ అనుభవంలోని విషయమే. నేనెన్నోరోజులు మాశశికి హిందీ చెప్పలేకపోయాను. కారణాంతరాలచేత మేము చాలా దూరప్రదేశం వెళ్ళిపోవలసి వచ్చింది. తర్వాత మళ్లీ ఆమెను చూసే అవకాశం కలుగలేదు. ఏం చేస్తున్నదో? ఏమో?

ఇప్పుడు, ఎవరైనా కుంటి అమ్మాయి కనపడినా, ఎవరు ఎవర్ని ‘బావా’ అని పిలిచినా నాకు మా శశి జ్ఞాపకం వస్తుంది.

దాగుడుమూత లాడుతూ పరుగెడుతున్నట్లూ, తీయగా పాడుతూ మైమరపిస్తున్నట్లూ, కమ్మ కమ్మని దోసెలేసి నాకు పెడుతున్నట్లూ, అద్దంముందు నిల్చొని అందాన్ని చూసుకొంటున్నట్లూ, ఆ డాబా మీద వెన్నెట్లో పిట్టగోడ కానుకొని వెక్కిరిస్తున్న చంద్రుణ్ణి చూస్తూ తిట్టుకొంటున్నట్లూ—ఆమె చేష్టలు ఒక్కొక్కటే జ్ఞాపకంవచ్చి మనస్సు గిలగిల బాధపడిపోతూ ఉంటుంది. చివరికి యింకేమీ చేయలేక త్వరలోనే ఆమెకు మంచిభర్త దొరకాలని మనస్ఫూర్తిగా మనస్సులోనే కోరుకుంటాను. ★


కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టెబ్‌లెట్స్ (రిజష్టర్డ్) గర్భమురాకుండేందుకు తేలికగానోటిలో వేసుకొని మింగేమందు 12 రోజులు మందు వాడిన యెడల గర్భధారణ కాకుండా చేయును..
పూర్తికోర్సు పాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- వి.పి. అదనము
ప్రతిచోట దొరుకును
ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు...


SEENU & CO.,
28 K. TANDAVARAYA GRAMANI ST. MADRAS-21
GRAMS: ORCAS, (ESTD 1946), PHONE 55357.
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. ... HEALTH)